Dear donors / well wishers,

My heart was filled with joy and satisfaction a couple of years ago when I visited the weekly Telugu and moral classes. I sat with our Telugu class teacher and students group, teaching and preaching about human values and ethics. The kids were all full of interest, laughter and were singing joyfully. It made me feel so proud of what we have achieved so far through teaching Telugu for the last 12 years.

And then the rain came down... And I realized how much we really needed to expand our facility to accommodate for our ever growing number of students. (Many of these students come from middle class families.)

And this is the reason why I am writing to you now, to humbly request for your help and assistance in cash or kind for the building of a new facility called TELUGU ACADEMY OF MALAYSIA. For the past twelve years now we have placed great emphasis on attracting and building our number of students and youth members, as we believe that the youth in our community is of extreme importance! They are the future after all.

This development has been a great success and our students and youth groups have slowly grown to a number that we can now be proud of! But unfortunately, it has also grown to a size that we cannot accommodate for anymore in our small class rooms and in rented facilities. So the time has now come for us to build our first Telugu Academy of Malaysia which will also be a centre to reach and learn Telugu in South East Asia.

The estimated cost to build this academy is going to be RM 15,000,000 (US 4 million), and to raise these funds we have broken the sponsorship structure into few different sections of which we are looking for sponsorships for each!

By sponsoring and helping us build this academy you will be helping the kids in such a big way! Being a philanthropist yourself, I am sure you will understand the importance of giving our children a good grounding in humanity and ethics. This is Telugu Association of Malaysia’s goal. We want to teach the children in the best possible way and help them to develop into strong, honest adults with high values.

As Grisha Rao, a 15 year old girl from our Telugu class, says, "Sunday Telugu School is something which I can't wait for each week. I get to see all my friends, laugh, play and learn about our great heritage! The stories that are told are so exciting and I love learning about Telugu and one day I will visit the Telugu land and visit my ancestors’ village.

So by helping us to build this academy, you will be providing a huge service to all the children, like Girisha, at our Sunday Telugu school. Please either sponsor a section of our building or donate building material or any amount within your reach.

I thank you for the time you have taken to read this letter.

Yours sincerely,

Datuk Dr.Achaiah Kumar Rao,
President, Telugu Association of Malaysia

ప్రధాన అధ్యక్షుల సందేశం

ప్రియమైన దాతలు, శ్రేయోభిలాషులకు,

కొన్ని సవత్సరాల క్రితం నేను వారంతరాలలో జరుగే తెలుగు తరగతుల పర్యవేక్షణకు వెళ్ళినప్పుడు, అక్కడ తరగతిలో విద్యార్థులు ఎంతో శ్రద్ధగా, సంతోషంగా ఆడుతూ, పాడుతూ, తెలుగు భాషకు సంబంధించిన విషయాలనే కాకుండా, మానవత, నైతిక విలువలను ఆసక్తిగా నేర్చుకోవడం చూసి నా మనస్సు ఆనందంతోను, సంతృప్తితోను నిండిపోయింది. ఈ 12 సంవత్సరాల పాటు మనం తెలుగు భాషా బోధన ద్వారా ఎంతో కొంత సాధించామన్న భావన కలిగింది. ఇంతలో పెద్ద వర్షం వచ్చింది. నానాటికి విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. మనం ఈ విద్యార్థుల కొరకు అన్ని వసతి సౌకర్యాలు కలిగిన తరగతులు ఏర్పాటు చెయ్యాలన్న ఆలోచన అప్పుడు నాకు కలిగింది.

నేను మిమ్మల్ని సవినయంగా కోరుకునేదేమిటంటే మలేసియా తెలుగు అకాడమీ భవన నిర్మాణానికి మీ వంతు సహాయ సహకారాలను, ధన రుపంగాను, ఇతరత్రా భవన నిర్మాణానికి తగిన వస్తు రూపంగా గాని అందిస్తారన్న సదుద్దేశమే నా ఈ అభ్యర్ధన. గత పన్నెండు సంవత్సరాలుగా ఎన్నో రకాలుగా విద్యార్థులను, యువతను ఆకర్షించి, సంఘంలో యువ సభ్యుల సంఖ్యను పెంచాము, నేటి యువతే భావి తరానికి భవిత.

ఈ అభివృద్ధి ఒక గొప్ప విజయం. మన విద్యార్థి మరియు యువత యొక్క సంఖ్య నానాటికి పెరగడం ఒక పక్క గర్వంగా ఉన్నా, దురదృష్టవశాత్తూ ఈ విద్యార్థుల సంఖ్య అతిగా పెరగడం వలన వారిని మనం చిన్న చిన్న తరగతులలోనూ, అద్దె గదులలోను, ముందుముందు సర్దలేము, కాబట్టి ఇదే అదనుగా మొట్టమొదటి మలేసియా తెలుగు అకాడమి నిర్మించి, దక్షిణ ఆసియా దేశాలవారందరూ కుడా ఇక్కడ తెలుగు నేర్చుకొనే అవకాశం కల్పించుదాం.

అకాడమీ భవన నిర్మాణానికి అయ్యే మొత్తం అంచనా వ్యయం సుమారుగా 15,000,000 రింగెట్లు. (US 4 మిలియన్లు) ఈ నిధుల సేకరణకు అనుకూలంగా మొత్తం వ్యయాన్ని వివిధ భాగాలుగా విభజించి ఒక్కొక్క విభాగానికి విరాళాలను అందించే దాతల కొరకు చూస్తున్నాం.

అకాడమీ నిర్మాణానికి మీరు విరాళాన్ని అందించడం ద్వారా పిల్లలకు మంచి భవిష్యత్తును అందించగలరు. దీని ద్వారా ఒక పరోపకారిగా మీరు మన పిల్లలకు మానవతా, మరియు నైతిక విలువలు అందించడంలోగల ప్రాముఖ్యతను అర్థం చేసుకుంటారని భావిస్తున్నాను. మన పిల్లలకు తగిన వసతులతో మంచి శిక్షణనిచ్చి వారిని ఉత్తమ విలువలు, నిజాయితీ కలిగిన, బలమైన పౌరులుగా తీర్చి దిద్దడమే మలేసియా తెలుగు సంఘం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

“గిరీషా రావు” అనే 15 సంవత్సరాల యువ విద్యార్థి తన మాటలలో ఇలా చెప్పింది. “ నేను ఆదివారం ఎప్పుడు వస్తుందా ఎప్పుడు తెలుగు బడికి వెళ్తానా అని ఎదురు చూస్తుంటాను. అక్కడ నేను నా మిత్రులను కలుసుకుంటాను. నవ్వుతూ, ఆడుతూ, పాడుతూ, మన తెలుగు భాషా వైభవం గురించి ఎన్నో విషయాలు తెలుసుకుంటాను. మా తెలుగు తరగతిలో చెప్పే

కథలు నాలో ఎంతో ఆసక్తిని కలిగించి, యింకా బాగా తెలుగు నేర్చుకోవాలన్న ఆకాంక్షని కలిగించింది. నేను తప్పకుండా ఒక ఒక రోజు మా పూర్వీకుల పుట్టిన ఆ తెలుగు నేలకు వెళ్లి మా గ్రామాన్ని కుడా చూసి వస్తాను''

కాబట్టి ఈ అకాడమీ నిర్మాణానికి మీరు మీ వంతు సహాయ సహకారాలను అందిస్తే అది గిరీషా లాంటి ఆదివారం తెలుగు తరగతులలో చదవే ఎంతో మంది విద్యార్థులకు అతి పెద్ద సేవ చేసిన వారవుతారు. దయచేసి భవనంలోని ఒక విభాగానికిగాని, భవన నిర్మాణానికి వస్తు రుపంగాగాని, ధన రుపంగాగాని మీకు అనుకులమైన విధంగా మీ విరాళాలను అందించ వలసిందిగా సవినయంగా కోరుకుంటున్నాను.

ఇట్లు,
మీ భవదీయుడు,
దాతుక్. డా. అచ్చయ్య కుమార్ రావు,
ప్రధాన అధ్యక్షులు,
మలేసియా తెలుగు సంఘం.